సారంగాపూర్: పోచంపేట వాసులతో మాట్లాడుతున్న జడ్పీ మాజీ చైర్‌పర్సన్ దావ వసంత

రాయికల్: పెద్ద చెరువును పరిశీలిస్తున్న ఎమ్మెల్యే సంజయ్‌కుమార్

కథలాపూర్: పోతారం శివారులో కోతకు గురైన రోడ్డును పరిశీలిస్తున్న విప్ ఆది శ్రీనివాస్

కొనసాగుతున్న వరద

- మత్తడి దుంకుతున్న చెరువులు, కుంటలు
- జిల్లాలో పర్యటించి సహాయక చర్యలు చేపట్టిన ప్రజాప్రతినిధులు, అధికారులు

జగిత్యాలరూరల్: అనంతారం రొడ్డాంను పరిశీలిస్తున్న ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

జగిత్యాల రూరల్, సెప్టెంబర్ 2: జగిత్యాల రూరల్, అర్బన్ మండలాల్లో చెరువులు, కుంటలు రెండు రోజులుగా కురుస్తున్న వర్షానికి మత్తడి దుంకుతున్నాయి. మోతే తాతమ్మ గుడి సమీపంలోని బ్రిడ్జిపై నుంచి వదర నీరు ఉధృతంగా ప్రవహించడంతో గొల్లపల్లి-జగిత్యాలకు రాకపోకలు నిలిచిపోయాయి. వరదను జగిత్యాల రూరల్ ఎస్ఐ సదాకర్ పరిశీలించారు. మోతే చెరువులో గంగపుత్రులు చేపలు పట్టారు. అలాగే, పెరికపల్లె బ్రిడ్జిపై నుంచి వరద ప్రవహించడంతో ఎస్ఐ పరిశీలించి, సిబ్బందికి పలు సూచనలు చేశారు. తిమ్మాపూర్ చెరువు మత్తడి దుంకుతున్నది. సోమన్‌పెల్లి గ్రామంలో శిథిలావస్థలో నివసిస్తున్న వారిని రెవెన్యూ అధికారులు వారి బంధువుల ఇండ్లకు తరలించారు. కార్యక్రమంలో తహసీల్దార్ రామ్మోహన్, కార్యదర్శి కనకలక్ష్మి పాల్గొన్నారు. అనంతారం రొడ్డాంపై నుంచి రాకపోకలను సోమవారం సాయంత్రం అధికారులు ప్రారంభించారు. రొడ్డాంను ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, జగిత్యాల డీఎస్పీ రఘుచందర్ పరిశీలించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు జున్ను రాజేందర్, మాజీ ఎంపీపీ మహేశ్, మాజీ సర్పంచ్ రాధాకిషన్, జలంధర్, నాయకులు రాజు, మస్తాన్, అధికారులు పాల్గొన్నారు.

కోరుట్ల, సెప్టెంబర్ 2: పట్టణంలోని ఆదర్శనగర్, ప్రకాశం, ఝాన్సీ రోడ్డు, బిలాల్‌పురా, పద్మపురి వాడ కాలనీలు జలమయమయ్యాయి. పలు ఇండ్లల్లోకి వరద నీరు చేరడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇంటి చుట్టూ చేరిన వరద నీటితో బయటకు రాలేక అవస్థలు పడుతున్నారు.

సారంగాపూర్, సెప్టెంబర్ 2: బీర్‌పూర్ మండలంలోని రోళ్లవాగు, అరగుండాల ప్రాజెక్ట్‌లతో పాటు కమ్మునూర్-కలమడుగు గోదావరిలోకి వరద నీరు భారీగా వస్తున్నది. గోదావరి తీర ప్రాంత గ్రామాల్లో తహసీల్దార్ శ్రీనివాస్, అధికారులు, మాజీ ప్రజాప్రతినిధులు పర్యటించి ప్రజలను అప్రమత్తం చేశారు. సారంగాపూర్ రేచపల్లిలోని ఊర చెరువును తహసీల్దార్ రమేశ్ పరిశీలించి, గంగపుత్రులకు పలు సూచనలు చేశారు. పోచంపేట- నాగునూర్ గ్రామాల మధ్య ప్రధాన రహదారి కోతకు గురికావడంతో వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. బీర్‌పూర్, సారంగాపూర్ మండలాల్లోని చెరువులు, కుంటలను తహసీల్దార్లు శ్రీనివాస్, రమేశ్, ఎంపీడీవో లచ్చాలు, ఎస్ఐ దత్తాద్రి, ఇతర శాఖల అధికారులు పరిశీలించి, ప్రజలకు పలు సూచనలు చేశారు. డీటీలు శ్రీనివాస్, లాస్యశ్రీ, ఆర్ఐలు భాస్కర్ రావు, కృష్ణ, శ్రీనివాస్, వార్డు సభ్యులు బేర మహేశ్, ఆయా శాఖల అధికారులు, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు. సారంగాపూర్ వెళ్లే ప్రధాన రహదారిపై చెట్టు కొమ్మలు విరిగి పడ్డాయి.

రాయికల్, సెప్టెంబర్ 2: మండలంలోని చెరువులు, కుంటలు, వాగులు పొంగిపొర్లుతున్నాయి. గ్రామాల్లో తహసీల్దార్ ఎండీ ఖయ్యూం, ఎంపీడీవో చిరంజీవి, ఎస్ఐ అశోక్ పర్యటించి, నష్టం వివరాలు తెలుసుకున్నారు.

ధర్మపురి, సెప్టెంబర్ 2: శ్రీరాంసాగర్, కడెం ప్రాజెక్టుల గేట్లు ఎత్తి దిగువకు నీటిని విడుదల చేయడంతో ధర్మపురి వద్ద గోదావరి వరద ఉధృతి పెరిగింది. సంతోషిమాత గుడిని ఆనుకొని గోదావరి ప్రవహించింది. స్నానాలకు వచ్చిన భక్తులు లోతుప్రాంతాలకు వెళ్లకుండా పోలీస్ సిబ్బంది అప్రమత్తపరిచారు. అలాగే, గోదావరి పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రెవెన్యూ, పోలీస్ అధికారులు సూచించారు. ధర్మపురి మండలం ఆక్సాయిపల్లి పసులపాపన్న గుట్ట వద్ద జాతీయ రహదారిపై ఉన్న లోలెవల్ వంతెనపై నుంచి అక్కపెల్లి చెరువు కాలువ ప్రవహించడంతో మునిగింది. దీంతో జగిత్యాల-ధర్మపురి మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. పోలీస్ సిబ్బంది అక్కడే ఉండి వాహనాల రాకపోకలను నిలిపివేశారు. సాయంత్రం వరద ఉధృతి తగ్గడంతో రాకపోకలు పునరుద్ధరించారు.

పెగడపల్లి, సెప్టెంబర్ 2: మండలంలోని చెరువులు, కుంటలు మత్తడి దుంకుతుండగా, లోలెవల్ కల్వర్టులపై నుంచి వరద నీరు వెళ్తుండడంతో కొన్ని చోట్ల రాకపోకలు నిలిచిపోయాయి. లింగాపూర్ చెరువు పూర్తి స్థాయిలో నిండడంతో కట్టకు ఎలాంటి ప్రమాదం జరుగకుండా ఉండేందుకు గానూ ఎంపీడీవో శ్రీనివాస్‌రెడ్డి, తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీవో మహేందర్ నేతృత్వంలో ముందు జాగ్రత్తగా ఇసుక బస్తాలు నింపి సిద్ధంగా ఉంచారు. ఆరవల్లి వద్ద ఆర్‌అండ్‌బీ వంతెన పైపుల నుంచి వరద నీరు వెళ్లకుండా కట్టెలు, చెత్త అడ్డుగా ఉండడంతో జేసీబీ సహాయంతో అధికారులు తొలగించారు. పెగడపల్లిలో కొన్ని ఇండ్లల్లోకి వరద నీరు వచ్చి చేరడంతో ప్రజలు ఇబ్బందులు పడ్డారు. పెగడపల్లికి చెందిన రాచకొండ దేవవ్వ ఇల్లు కూలినట్లు అధికారులు తెలిపారు.

జగిత్యాల టౌన్, సెప్టెంబర్ 2: పట్టణంలోని గోవిందుపల్లె నుంచి వెంకటాద్రినగర్ కాలనీకి సోమవారం ఉదయం నుంచి రాకపోకలను మున్సిపల్ అధికారులు పునరుద్ధరించారు. మున్సిపల్ అధికారులు జేసీబీ సహాయంతో వరద నీటిలో కొట్టుకు వచ్చిన చెత్తను తొలగించడంతో వరద నీరు వంతెన కింది నుంచి ప్రవహిస్తుండడంతో వెంకటాద్రినగర్ కాలనీ వాసులు ఊపిరీ పీల్చుకున్నారు.

మల్యాల, సెప్టెంబర్ 2: గొల్లపల్లె గ్రామానికి చెందిన పెరుగు గంగవ్వ పెంకుటిళ్లు వర్షానికి తడిసి కూలిపోగా రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు పరిశీలించారు. గంగవ్వను సురక్షిత ప్రాంతానికి తరలించారు. కార్యక్రమంలో ఆర్ఐ తిరుపతి, కారోబార్ మల్లేశం పాల్గొన్నారు.

మెట్‌పల్లి రూరల్, సెప్టెంబర్ 2: నిజామాబాద్ జిల్లా కమ్మర్‌పల్లి మండలం కోనాపూర్ వద్ద గల రాళ్లవాగు మత్తడి దుంకడంతో మెట్‌పల్లి మండలం ఆత్మకూర్ పెద్దవాగు నిండుగా పారుతోంది. జగ్గసాగర్ శివారులో మాన్పూర్ వాగు వద్ద వరద కాలువ గేట్లు తెరవడంతో కిందివైపున గల కొండ్రికర్ల, పెద్దాపూర్ గుండా వాగు ప్రవాహం ఉధృతంగా ప్రవహిస్తున్నది. ఏఎస్సార్ తండా శివారులోని లో-లెవల్ కల్వర్టు పైనుంచి వరద ప్రవాహం కొనసాగడంతో తండా వాసులు రామలచ్చక్కపేట, జగ్గసాగర్ మీదుగా తమ పంట పొలాలకు వెళ్తున్నారు. వెల్లుల్ల-చౌలమద్ది గ్రామాల మధ్య లో-లెవల్ కల్వర్టు పైనుంచి నీటి ప్రవాహం కొనసాగుతుండడంతో రాకపోకలు నిలిచిపోయాయి.

కోరుట్ల రూరల్, సెప్టెంబర్ 2: భారీ వర్షానికి మండలంలోని లోతట్టు ప్రాంతాలు జలమయమవగా అధికారులు అప్రమత్తమయ్యారు. పైడిమడుగులోని డబుల్ బెడ్రూం ఇండ్ల సమీపంలో వాగును ఆర్డీవో ఆనంద్‌కుమార్, తహసీల్దార్ ఇట్యాల కిషన్ పరిశీలించారు. భారీ వర్షానికి నీరు ఇండ్ల వద్దకు వచ్చే అవకాశం ఉందని ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించారు. శిథిలావస్థలో ఉన్న ఇండ్లల్లో నివసిస్తున్న వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలని రెవెన్యూ సిబ్బందికి సూచించారు. ఆర్ఐ రాజేందర్‌రావు, కార్యదర్శులు, రెవెన్యూ సిబ్బంది, ప్రజాప్రతినిధులు, తదితరులున్నారు.

ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 2: శ్రీరాంసాగర్ ప్రాజెక్టు నుంచి దిగువ ప్రాంతానికి నీరు వస్తుండడంతో ముంపు ప్రాంతాల్లో ప్రజలు సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లాలని తహసీల్దార్ ప్రసాద్ సోమవారం సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కలెక్టర్ ఆదేశాల మేరకు గోదావరి పరివాహక ప్రాంతాల్లో ముంపునకు గురయ్యే ఎర్రండి గ్రామంలో 62 కుటుంబాలను గుర్తించినట్లు తెలిపారు. కాగా, స్థానిక ప్రభుత్వ పాఠశాలలో పునరావాస కేంద్రాన్ని ఏర్పాటు చేశామన్నారు. ఆయన వెంట ఆర్ఐ రమేశ్, గంగాధర్, మాజీ సర్పంచ్ రాజన్న, ప్రజాప్రతినిధులు తదితరులున్నారు.

వెల్గటూర్, సెప్టెంబర్ 2: గోదావరి వరద ఉధృతి పెరగడంతో తీర ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తహసీల్దార్ శేఖర్ సూచించారు. కోటిలింగాల వద్ద గోదావరి ప్రవాహం పెరుగుతున్నది. వెల్గటూర్ పెద్ద వాగు ఉధృతంగా ప్రవహిస్తున్నది. ఎండపల్లి మండలం చెర్లపల్లి గ్రామంలో జెల్ల లింగయ్య ఇల్లు కూలింది. పాషిగామ శివారులోకి వరద నీరు రావడంతో 14 ఇండ్లల్లో నివాసం ఉంటున్న 62 మందిని స్థానిక హరిత హోటల్‌కు తరలించారు. చెగ్యాంపాత స్కూల్‌లో నివాసం ఉంటున్న వారిని కొత్త పాఠశాలకు తరలి వెళ్లాలని రెవెన్యూ, పంచాయతీరాజ్ అధికారులు, పోలీసులు సూచించారు. కార్యక్రమంలో ఎంపీవో శ్రీనివాస్, సీఐ రాంనర్సింహారెడ్డి, ఎస్ఐ రాపల్లి ఉమాసాగర్, ఆర్ఐ రాజేశ్వరి, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

రాయికల్: బోర్నపల్లి వాసులతో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ గౌతమ్‌రెడ్డి

పునరావాస కేంద్రానికి తరలింపు

ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 2: గోదావరిలో వరద ఉధృతి పెరుగుతున్న నేపథ్యంలో ఎర్రండి గ్రామంలో ముంపునకు గురయ్యే 50 కుటుంబాలను సోమవారం రాత్రి రెవెన్యూ, పోలీసు అధికారులు స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలకు తరలించారు. భోజన వసతితో పాటు తదితర సామగ్రిని సమకూర్చారు. అధికారులు అందుబాటులో సౌకర్యాలు కల్పిస్తున్నట్లు తహసీల్దార్ ప్రసాద్ తెలిపారు. ఇక్కడ మెట్‌పల్లి డీఎస్పీ ఉమామహేశ్వర్‌రావు, సీఐ నిరంజన్‌రెడ్డి, తహసీల్దార్ ప్రసాద్, ఎస్ఐ అనిల్, రెస్క్యూ టీం సిబ్బంది, తదితరులున్నారు.

ప్రజలను అప్రమత్తం చేయాలి

రాయికల్, ఆగస్టు 2: భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలని అదనపు కలెక్టర్ గౌతమ్ రెడ్డి అధికారులకు సూచించారు. బోర్నపల్లి బ్రిడ్జి వద్ద వరద ఉధృతిని సోమవారం ఆయన పరిశీలించారు. భారీ వర్షాలతో ఎస్సారెస్పీ, కడెం ప్రాజెక్ట్ గేట్లు ఎత్తి దిగువకు నీటిని విడుదల చేయడంతో గోదావరిలో వరద ప్రవాహాన్ని ఆయన పరిశీలించారు. అనంతరం అక్కడి ప్రజలతో మాట్లాడి పలు సూచనలు చేశారు. కుర్రు ప్రాంతం నుంచి ఐదుగురు రైతులను బోర్నపల్లి గ్రామానికి తరలించారు. అలాగే, లోయగూడెం పరిస్థితి సైతం ఆరా తీశారు. మండలంలో లో-లెవల్ వంతెనలు, చెరువులు, కూలిన ఇండ్లు, రోడ్ల వివరాలు అధికారులను అడిగి తెలుసుకున్నారు. గోదావరి పరివాహక ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఆయన వెంట ఇరిగేషన్ డీఈ భాస్కర్, తహసీల్దార్ ఎండీ ఖయ్యూం, ఎంపీడీవో చిరంజీవి తదితరులున్నారు.

వరద ప్రభావిత ప్రాంతాలను సందర్శించిన జడ్పీ మాజీ చైర్‌పర్సన్

జగిత్యాల, సెప్టెంబర్ 2: జిల్లా కేంద్రంలోని గోవిందపల్లె, మోతె బ్రిడ్జి, గొల్లపెల్లి రోడ్డు, పెరుకపల్లె, అనంతారం వంతెనలను జడ్పీ మాజీ చైర్‌పర్సన్ దావ వసంత పరిశీలించారు. 30వ వార్డులో దుమాల దుబ్బ రాజవ్వ ఇల్లు నీట మునుగగా, మున్సిపల్ కమిషనర్‌కు ఫోన్ చేసి పునరావాసం కల్పించాలని కోరారు. ప్రజలకు పంచాయతీ, రెవెన్యూ, పోలీసులు సేవలందించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ మహేశ్, బీఆర్ఎస్ అర్బన్ మండలాధ్యక్షుడు తుమ్మ గంగాధర్, నాయకులు పడిగెల గంగారెడ్డి, ముత్తయ్య, రిజ్వాన్, నీలి ప్రతాప్, భగవాన్ రాజ్, హరీశ్, రాంకీ, మోహన్, అఫ్రోజ్, సల్మాన్, జావిద్, ఫహద్, షేర్, తదితరులు పాల్గొన్నారు.

సారంగాపూర్, సెప్టెంబర్ 2: భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జడ్పీ మాజీ చైర్‌పర్సన్ దావ వసంత-సురేశ్ సూచించారు. పోచంపేట గ్రామంలో సోమవారం సాయంత్రం ఆమె పర్యటించారు. వర్షాలకు దెబ్బతిన్న పంట పొలాలు, రహదారిని పరిశీలించి వివరాలు తెలుసుకున్నారు. నాగునూర్, లచ్చక్కపేట గ్రామాల్లోని పొలాల్లో కరెంట్ స్తంభాలు విరిగి పడడంతో విద్యుత్ శాఖ ఎస్సీతో ఫోన్‌లో మాట్లాడారు. స్తంభాలు అమర్చి విద్యుత్ సరఫరాను పునరుద్ధరించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు అత్తినేని నరేశ్, తేలు రాజు, అత్రిని పవన్, పడిగెల గంగారెడ్డి, తిరుపతి, ప్రశాంత్, వెంకటేశ్, నీలి ప్రతాప్, శేఖర్, భగవాన్ రాజ్ పాల్గొన్నారు.

రోడ్లకు యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు

కథలాపూర్, సెప్టెంబర్ 2: వర్షాలతో కోతకు గురైన రోడ్లను యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు చేయిస్తామని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. మండలంలోని ఇప్పపెల్లి శివారులో కోరుట్ల-వేములవాడ రోడ్డులో కోతకు గురైన రోడ్డును, పోతారం శివారులో తండాకు వెళ్లే కోతకు గురైన రోడ్లను సోమవారం ఆయన పరిశీలించారు. తాండ్రాల ఊరచెరువు వద్ద నిర్మించిన మత్తడి, గంభీర్‌పూర్‌లో కొచ్చేరువు వద్ద నిర్మించిన కట్ట, పోసాని పేట శివారులోని చెరువులను పరిశీలించారు. వరదతో నష్టపోయిన రైతులు ఆందోళన చెందవద్దని, ప్రభుత్వ పరంగా ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. ఆయన వెంట కాంగ్రెస్ మండలాధ్యక్షుడు కాయితి నాగరాజు, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు యాగండ్ల రమేశ్, నాయకులు ఎండీ అజీమ్, తొట్ల అంజయ్య, పులి హరిప్రసాద్, కల్లెడ గంగాధర్, గోపిడి ధనుంజయ్‌రెడ్డి, అంగ మహేశ్, గంగారాజం, ఆకుల సంతోష్ తదితరులున్నారు.

పెద్ద చెరువును పరిశీలించిన ఎమ్మెల్యే

రాయికల్, సెప్టెంబర్ 2: భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ సూచించారు. పట్టణంలో ఉధృతంగా పారుతున్న పెద్ద చెరువు మత్తడిని సోమవారం ఆయన స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మోర హన్మాండ్లు, కేడీసీసీ మాజీ చైర్మన్ పడగల రవీందర్ రెడ్డి, మున్సిపల్ కో-ఆప్షన్ సభ్యుడు మహేంద్ర బాబు, నాయకులు చంద్రతేజ, షేక్ హుస్సేన్ పాల్గొన్నారు.

అప్రమత్తంగా ఉండాలి

వెల్గటూర్, సెప్టెంబర్ 2: గోదావరి నదిలో నీటి మట్టం పెరుగుతున్నందున పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సూచించారు. వెల్గటూర్ మండలం పాషిగామ గ్రామంలోని ముంపు ప్రాంతాన్ని ఆయన పరిశీలించారు. స్థానిక హరిత హోటల్లో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రంలో ఉన్న బాధితులతో మాట్లాడారు. అనంతరం ఎండపెల్లి మండలం రాజారాంపల్లి-పాతగూడూర్ గ్రామాల మధ్య గల వంతెనను పరిశీలించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు శైలేందర్‌రెడ్డి, నాయకులు గుండాటి జితేందర్ రెడ్డి, మద్దుల గోపాల్‌రెడ్డి, మేర్గు మురళి, పూదరి రమేశ్, గుండాటి సందీప్‌రెడ్డి, మేర్గు నరేశ్, జీరెడ్డి మహేందర్‌రెడ్డి, బండెల ఉదయ్, విజయ్, రెవెన్యూ, ఆర్‌అండ్‌బీ, విద్యుత్ శాఖ అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

కోరుట్ల: పట్టణంలోని కట్కం సంగయ్య ఫంక్షన్ ప్యాలెస్ వద్ద కాలనీలో నిలిచిన వరద నీరు

సారంగాపూర్: పోచంపేట-నాగునూర్ గ్రామాల మధ్యలో కోతకు గురైన రోడ్డు

మెట్‌పల్లి రూరల్: ఆత్మకూర్ వద్ద నిండుగా ప్రవహిస్తున్న పెద్దవాగు

మల్లాపూర్: వాల్గొండలో గోదావరి నదిలో వరద ఉధృతిని పరిశీలిస్తున్న కలెక్టర్ సత్యప్రసాద్, ఎస్పీ అశోక్‌కుమార్, అధికారులు

ఇబ్రహీంపట్నం: ఎర్రండిలో పునరావాస కేంద్రం వద్ద అధికారులు, పోలీసులు, రెస్క్యూ టీం సభ్యులు

వెల్గటూర్: ఎండపల్లి మండలం రాజారాంపల్లి-పాతగూడూర్ గ్రామాల మధ్య హైలెవల్ వంతెనను పరిశీలిస్తున్న విప్ లక్ష్మణ్‌కుమార్

రుణమాఫీ కానీ రైతు కుటుంబాల వివరాలు నమోదు

మల్యాల, సెప్టెంబర్ 2: మండలంలోని నూకపల్లిలో రేషన్ కార్డు లేక రుణమాఫీ అమలు కాని రైతుల కుటుంబసభ్యుల వివరాలను జిల్లా వ్యవసాయాధికారి వాణి క్షేత్రస్థాయిలో సేకరించి, క్రాప్ లోన్ వేవియర్ యాప్‌లో నమోదు చేశారు. రామన్నపేటలోని తెలంగాణ గ్రామీణ బ్యాంక్, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ పరిధిలో పంట రుణాలు పొందిన రైతుల వివరాలను యాప్‌లో నమోదు చేసి, కుటుంబ సభ్యుల ఫొటో తీసి ధ్రువీకరించారు. కార్యక్రమంలో ఏవో చంద్రదీపక్, ఏఈవోలు కారుణ్యకుమార్, మంజుల, శ్రీనివాస్‌రెడ్డి, శ్రీనివాస్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

కథలాపూర్, సెప్టెంబర్ 2: కథలాపూర్ మండలం భూషణరావుపేటలో పంట రుణ మాఫీ కాని రైతుల కుటుంబ నిర్ధారణకు వ్యవసాయాధికారులు సోమవారం సర్వే చేశారు. కార్యక్రమంలో మండల నోడల్ అధికారి శేఖర్, ఏఈవో హరీశ్, రైతులు పాల్గొన్నారు.

అధికారులు అప్రమత్తంగా ఉండాలి: కలెక్టర్

జగిత్యాల, సెప్టెంబర్ 2: శ్రీరాంసాగర్, కడెం ప్రాజెక్ట్ గేట్లు సోమవారం ఎత్తి నీటిని విడుదల చేసినందున గోదావరి పరివాహక ప్రాంత గ్రామాల ప్రజలు, అధికారులు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ బీ సత్యప్రసాద్ సూచించారు. రైతులు, మత్స్యకారులు, పశువుల కాపరులు నదిలోకి దిగవద్దన్నారు. . ముంపు ప్రాంతాల్లోని ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించాలని అధికారులను ఆదేశించారు.

రోడ్లను పరిశీలించిన పంచాయతీ రాజ్ ఈఈ

కొడిమ్యాల, సెప్టెంబర్ 2: మండలంలో ఆదివారం కురిసిన వర్షానికి దెబ్బతిన్న రోడ్లు, బ్రిడ్జిలను పంచాయతీరాజ్ ఈఈ రెహ్మాన్ సోమవారం పరిశీలించారు. నివేదిక తయారు చేసి ప్రభుత్వానికి పంపనునట్లు చెప్పారు. పంచాయతీరాజ్ డీఈ చంద్రశేఖర్, తహసీల్దార్ రాజమణి, ఏఈ చంద్రశేఖర్ పాల్గొన్నారు.

రియల్టర్‌కు బెదిరింపులు

- నిందితుడి అరెస్టు • రిమాండ్‌కు తరలింపు

కోరుట్ల, సెప్టెంబర్ 2: పట్టణానికి చెందిన ఓ రియల్టర్‌ను డబ్బుల కోసం బెదిరింపులకు గురి చేసిన వ్యక్తిని కోరుట్ల పోలీసులు సోమవారం వల పన్ని పట్టుకున్నారు. పట్టణ పోలీస్ సర్కిల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సీఐ సురేశ్ బాబు వివరాలు వెల్లడించారు. పట్టణంలోని ప్రకాశం రోడ్డు కాలనీకి చెందిన దాసరి రాజశేఖర్ రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నాడు. మండలంలోని అయిలాపూర్ గ్రామానికి చెందిన సుందరగిరి లక్ష్మీనర్సయ్య పది రోజులుగా డబ్బులు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ రాజశేఖర్‌పై బెదిరింపులకు పాల్పడుతున్నాడు. తరచూ ఫోన్ నంబర్లు మారుస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్నాడు. రూ. కోటి ఇవ్వాలని లేదంటే చంపుతానని ఫోన్‌లో బెదిరించాడు. చివరకు రూ. 10 లక్షలు ఇవ్వాలని రాజశేఖర్ టీవీ సర్వీసింగ్ సెంటర్ వద్దకు గతనెల 31న వచ్చిన లక్ష్మీనర్సయ్య కత్తితో బెదిరించాడు. రెండు రోజుల్లో డబ్బులు సిద్ధం చేసుకోవాలని లేదంటే చంపుతానని హెచ్చరించి వెళ్లాడు. రాజశేఖర్ ఇచ్చిన ఫిర్యాదుతో అప్రమత్తమైన పోలీసులు ఆదివారం సాయంత్రం రాజశేఖర్ టీవీ సర్వీసింగ్ సెంటర్ వద్దకు వచ్చిన నిందితున్ని పట్టుకున్నారు. నిందితుడి వద్ద నుంచి కత్తి, సెల్‌ఫోన్, బైక్ స్వాధీనం చేసుకున్నట్లు సీఐ సురేశ్ బాబు తెలిపారు. నిందితుడిని కోర్టులో హాజరు పరిచిన పోలీసులు న్యాయమూర్తి ఆదేశాలతో రిమాండ్‌కు తరలించారు. నిందితుడిని చాకచక్యంగా పట్టుకున్న సీఐ, ఎస్ఐ శ్రీకాంత్, కానిస్టేబుళ్లు పురుషోత్తం, ఎల్లయ్య, శ్రీనివాసును మెట్‌పల్లి డీఎస్పీ ఉమామహేశ్వరరావు అభినందించారు.

భూఆక్రమణలతోనే కాలనీల్లోకి వరద

కోరుట్ల, సెప్టెంబర్ 2: భూఆక్రమణలతోనే పట్టణంలోని పలు కాలనీలు వరద నీటిలో చిక్కుకుంటున్నాయని కోరుట్ల డెవలప్‌మెంట్ ఫోరం ప్రతినిధులు పేర్కొన్నారు. పట్టణంలోని వరద ప్రభావిత ప్రాంతాల్లో సోమవారం వారు పర్యటించారు. చెరువులు, కుంటలు కబ్జా చేస్తూ అక్రమ నిర్మాణాలు చేపట్టడంతో ప్రజలకు ఈ దుస్థితి ఏర్పడిందన్నారు. ఇక్కడ ప్రజా సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు పేట భాస్కర్, ఫోరమ్ అధ్యక్షుడు చెన్న విశ్వనాథం, నాయకులు చింత భూమేశ్వర్, ఇట్యాల రాజేందర్, షాహేద్ మహ్మద్ షేక్, గంగారెడ్డి, అలీ నవాబ్, రాజేశ్, సురేశ్, ప్రసాద్, హఫీజ్ తదితరులున్నారు.

బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ

జగిత్యాల రూరల్, సెప్టెంబర్ 2: జగిత్యాల అర్బన్ మండలం మోతే గ్రామానికి చెందిన గంగరాజం అనారోగ్యంతో మృతి చెందగా, బాధిత కుటుంబాన్ని సోమవారం ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ పరామర్శించారు. ఎమ్మెల్యే వెంట నాయకులు రాజేశ్వర్ రెడ్డి, వెంకటేశ్, జుంబర్తి శంకర్, భూషన్, మొగిలి గంగాధర్ తదితరులున్నారు.

విద్యుత్ షాక్‌తో ఒకరి మృతి

మెట్‌పల్లి, సెప్టెంబర్ 2: మెట్‌పల్లి పట్టణంలోని రాంనగర్‌కు చెందిన మహ్మద్ రహమతుల్లా (40) సోమవారం విద్యుత్ షాక్‌తో మృతి చెందాడు. ఇంట్లో టీవీకి సంబంధించి ఇంటిపై ఉన్న యాంటీనా కేబుల్‌ను సరిచేస్తుండగా, ఇంట్లో నుంచే వైర్‌కు విద్యుత్ సరఫరా జరిగి అక్కడికక్కడే మృతి చెందాడు. కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు. రహమతుల్లాకు భార్య, కొడుకు, కూతురు ఉన్నారు.

వర్షంలో ట్రాన్స్‌ఫార్మర్‌ను అమర్చిన విద్యుత్ సిబ్బంది

పెగడపల్లి, సెప్టెంబర్ 2: పెగడపల్లి మండలం నందగిరి గ్రామంలోని పెద్దమ్మ గుడి సమీపంలో సోమవారం పిడుగు పడి విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ కాలిపోయింది. దీంతో ఈ ప్రాంతంలో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. ఏఈ శ్రీనివాస్ ఆదేశాలతో భారీ వర్షంలోనే విద్యుత్ సిబ్బంది బిక్షపతి, వెంకటేశం, మునిరాజ్, పరశురాం కాలిపోయిన ట్రాన్స్‌ఫార్మర్‌ను తొలగించి, నూతన ట్రాన్స్‌ఫార్మర్‌ను అమర్చి, విద్యుత్ సరఫరాను పునరుద్ధరించారు. విద్యుత్ సిబ్బందిని ఎస్ఈ గంగాధర్, డీఈ రాజిరెడ్డి, ఏడీఈ వరుణ్‌కుమార్, ఏఈ శ్రీనివాస్ అభినందించారు.

వసతి గృహాలను సందర్శించిన అధికారులు

గొల్లపల్లి, సెప్టెంబర్ 2: మండల కేంద్రంలోని మోడల్ స్కూల్, మహాత్మా జ్యోతిబా పూలే వసతి గృహాలను సోమవారం గొల్లపల్లి ప్రత్యేకాధికారి సాయిబాబా, ఎంపీడీవో రాంరెడ్డి, ఎంపీవో సురేశ్ రెడ్డి సందర్శించారు. మోడల్ స్కూల్‌లో విద్యార్థులతో కలిసి భోజనం చేసి, నాణ్యతను పరిశీలించారు. హాస్టల్ గదుల చుట్టు పరిశీలించి, పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. మహాత్మా జ్యోతిబా పూలే వసతి గృహం చుట్టూ వర్షపు నీరు నిలిచిన ఉండడంతో ఆయిల్ బాల్స్ వేయించారు.

వినాయక విగ్రహం తరలింపులో ఇక్కట్లు

కొడిమ్యాల, సెప్టెంబర్ 2: మండలంలోని చెప్యాల ఎక్స్‌రోడ్డు వద్ద వినాయక విగ్రహం తరలింపులో నిర్వాహకులు ఇబ్బందులు పడ్డారు. సిరిసిల్ల పట్టణంలోని పద్మనగర్‌కు చెందిన యూత్ సభ్యులు 22 ఫీట్ల వినాయక విగ్రహాన్ని సోమవారం కోరుట్ల నుంచి వాహనంలో తీసుకువస్తున్నారు. చెప్యాల